మెరిసిన విద్యాకుసుమాలు

- ఇంటర్ ఫలితాల్లో సత్తాచాటిన ప్రభుత్వ కళాశాలలు
- అధిక మార్కులతో అదరగొట్టిన విద్యార్థులు

ఇంటర్ ఫలితాల్లో పేదింటి విద్యా కుసుమాలు మెరిశాయి. తల్లిదండ్రులు, అధ్యాపకుల ప్రోత్సాహంతో కష్టపడి చదివి మంచి మార్కులు సాధించి అధిక మార్కులు సాధించి ఔరా అనిపించారు. శనివారం విడుదలైన ఇంటర్ ఫలితాల్లో ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలతోపాటు కేజీబీవీలు, గురుకులాలు, మోడల్ స్కూళ్లు మంచి ఫలితాలు సాధించాయి.




కె.చిన్నదస్తగిరమ్మ(951, బైపీసీ), డి.రసూల్‌బీ(947)

చాగలమర్రి: స్థానిక కేజీబీవీ విద్యార్థినులు ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటారు. సీనియర్ బైపీసీలో కె.చిన్నదస్తగిరమ్మ 951, రసూల్‌బీ 947 మార్కులు సాధించారు. అలాగే వాసవీ కళాశాల ఎంపీసీ విద్యార్థి జి.తేజేశ్వర్ 950, వైష్ణవి 943 మార్కులు సాధించారు. మహర్షి కళాశాల విద్యార్థిని మేష కీర్తన బైసీపీలో 924 మార్కులు సాధించింది. మొదటి సంవత్సరం ఇంటర్‌లో కేజీబీవీ 47 శాతం, వాసవీ కళాశాల 42శాతం, ఎంఏ జూనియర్ కళాశాల 43శాతం, మహర్షి జూనియర్ కళాశాల 55శాతం, ముత్యాలపాడు గ్రామంలోని బర్న్స్ ఒకేషనల్ కళాశాల 80శాతం ఫలితాలను కైవసం చేసుకున్నాయి. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఆయా కళాశాలల కరస్పాండెంట్లు అభినందించారు.

రుద్రవరం: ఇంటర్ ఫలితాల్లో మండల పరిధిలోని తువ్వపల్లె తిప్పమీదున్న ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. మొదటి సంవత్సం 48 మందికి గానూ 31 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. రెండో సంవత్సరంలో 54 మంది పరీక్షలు రాయగా 41 మంది పాసయ్యారు. సీనియర్ సీఈసీలో సంధ్యారాణి 945, బైపీసీలో శరణ్య 931, లక్ష్మీప్రసన్న 934, ఎంపీసీలో పావని 922 మార్కులు సాధించారు. జూనియర్ ఎంపీసీలో కావ్య 456 మార్కులు సాధించింది. కేజీబీవీలో సీనియర్ ఎంపీసీలో 14 మందికి గానూ 9 మంది విద్యార్థినులు పాస్ కాగా.. వై.శిరీష 825 మార్కులు సాధించినట్లు ఎస్ఓ లక్ష్మీదేవి తెలిపారు.



రుద్రవరంలో విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం



ప్రతిభ చాటిన ప్రజ్ఞా కళాశాల విద్యార్థులతో యాజమాన్యం

ఆళ్లగడ్డ: ఇంటర్ ఫలితాల్లో స్థానిక ప్రజ్ఞా జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఫస్ట్ ఇయర్ ఎంపీసీలో శ్వేత 464, రాజేశ్వరి 463, జివి సులోచన 463, బైపీసీలో శంషాద్ 462, హేమగంగ 461, సెకండ్ ఇయర్ ఎంపీసీలో మౌళిక 984, వైష్ణవి 984, బైపీసీలో షాదియా 971, షమీరా 945 మార్కులు సాధించారు. ప్రతిభ చాటిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం అభినందించింది.

కేవీ సుబ్బారెడ్డి కళాశాలలో..

కేవీ సుబ్బారెడ్డి కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటారు. సీనియర్ ఎంపీసీలో జ్యోతి 985, బైపీసీలో రాజేశ్వరి 973, సీఈసీలో ధరణి 936, జూనియర్ ఇంటర్ ఎంపీసీలో హజీర్ 458, బైపీపీలో జగదీశ్వరి 393 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ నాగమల్లేశ్వర్‌రెడ్డి తెలిపారు.

ఏపీ మోడల్ స్కూల్‌లో..

ఏపీ మోడల్ స్కూల్‌లో సీనియర్ ఇంటర్ ఎంపీసీలో వక్కపేట్ల కరిష్మా 914, జూనియర్ ఇంటర్ ఎంపీసీలో లక్ష్మి 426 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ రాజు తెలిపారు

శిరివెళ్ల: స్థానిక మోడల్ స్కూల్ విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటారు. ద్వితీయ సంవత్సరంలో 95.5 శాతం ఉత్తీర్ణత సాధించారు. 45 మంది విద్యార్థులకు గానూ 43 మంది పాసయ్యారు. ఎంపీసీలో ముబీనా 946, బైపీసీలో శైలజ 936 సాధించారు. ప్రథమ సంవత్సరంలో 75 మందికి గానూ 52 మంది పాస్ కాగా ఎంపీసీలో కల్పన 435 సాధించినట్లు ప్రిన్సిపాల్ ఇశ్రత్ బేగం తెలిపారు. యర్రగుంట్ల జీటీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ద్వితీయ సంవత్సరంలో 92 శాతం ఉత్తీర్ణత వచ్చింది. ఎంపీసీలో వెంకట వీరేంద్ర 921 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాసులు తెలిపారు.



మండల టాపర్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపాల్



ఉయ్యాలవాడ మోడల్‌స్కూల్‌లో విద్యార్థినులకు స్వీట్ తినిపించి అభినందనలు తెలుపుతున్న ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం



మధులత (902, ఎంపీసీ)

ఉయ్యాలవాడ: స్థానిక మోడల్ స్కూల్‌లో ఇంటర్ సెకండియర్‌లో 19 మంది పరీక్షలు రాయగా 16 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని ప్రిన్సిపాల్ శ్రీనివాసులురెడ్డి తెలిపారు. ప్రథమ సంవత్సరంలో 41 మందికి గానూ 25 మంది పాసయ్యారన్నారు. సీనియర్ ఎంపీసీలో వెంకట సుహాసిని 689, బైపీసీలో చెన్నమ్మ 679, సీఈసీలో శాంతిమణి(789) మార్కులు సాధించారన్నారు. పుచ్చకాయలపల్లె కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ద్వితీయ సంవత్సరం విద్యార్థినులు 23 మందికి గానూ 16 మంది పాస్ అయ్యారు. ప్రథమ సంవత్సరంలో 27 మందికి గానూ 20 మంది ఉత్తీర్ణులయ్యారు. సీనియర్ ఎంపీసీలో మధులత 902 మార్కులు సాధించిందని ఏఎస్ఓ అంజనమ్మ తెలిపారు.



అక్షయ (397, ఎంపీసీ)

- దొర్నిపాడు: మండలంలోని అమ్మిరెడ్డినగరం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఇంటర్ మొదటి సంవత్సరంలో ముగ్గురు విద్యార్థినులు పాసయ్యారు. ఎంపీసీలో అక్షయ 397 మార్కులు సాధించింది. రెండవ సంవత్సరం ఎంపీసీలో ఏడుగురికి గానూ నలుగురు పాస్ కాగా కావేరి 658 మార్కులు సాధించినట్లు ఎస్ఐ జయమణి తెలిపారు.

ఇంటర్ ఫలితాల్లో ప్రైవేటు కళాశాలల ప్రభంజనం

నంద్యాల(న్యూటౌన్): పట్టణంలోని రావూస్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరంలో ప్రతిభ చాటి జిల్లాకే పేరు తెచ్చారని కళాశాల చైర్మన్ అప్పారావు, డైరెక్టర్ మోని చంద్ర పేర్కొన్నారు. శనివారం వారు మాట్లాడుతూ ఎంపీసీ, బైపీసీ గ్రూపుల్లో రాష్ట్రస్థాయి ఫలితాలు సాధించారన్నారు. సీనియర్ బైపీసీలో 980కి పైగా ముగ్గురు విద్యార్థులు ప్రతిభ చాటారన్నారు. ఎంపీసీలో 11 మంది అత్యుత్తమ ఫలితాలు సాధించగా జూనియర్ బైపీసీలో 7గురు, ఎంపీసీలో 16 మంది ప్రతిభను చూపారన్నారు. విద్యార్థులు చైర్మన్, డైరెక్టర్లు అభినందించారు.

వెలాసిటీ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం..

ఎంపీసీ విభాగంలో ఐదుగురు, జూనియర్ బైపీసీలో ఏడుగురు, సీఈసీలో ఇద్దరు, సీనియర్ ఎంపీసీ విభాగంలో విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించారని యాజమాన్యం తెలిపారు. సీనియర్ బైపీసీలో ఐదుగురు సత్తాచాటారని చెప్పారు.



రావూస్ కళాశాలలో సత్తాచాటిన విద్యార్థులతో చైర్మన్, డైరెక్టర్



విద్యార్థులతో వెలాసిటీ యాజమాన్యం

ఎస్‌డీఆర్ విద్యార్థుల ప్రతిభ

నంద్యాల(అర్బన్): ఎస్‌డీఆర్ ఆంకాక్ష జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని కళాశాల చైర్మన్ కొండారెడ్డి తెలిపారు. జూనియర్ ఎంపీసీలో కావలి జీవన 464 మార్కులు, కిశోర్‌రెడ్డి 460, జూనియర్ బైపీసీ విభాగంలో హేమసృజన 432 మార్కులు, మణిదీపిక 432, రిషిత 431మార్కులు సాధించారన్నారు. సీనియర్ ఎంపీసీలో సాజిద్ 985 మార్కులు, దుర్గా చరిత 984, సీనియర్ బైపీసీలో జార్జి వలివ రత్న 981, సాయి కార్తీక్‌రెడ్డి 979 మార్కులు సాధించారన్నారు. జూనియర్ ఎంపీసీలో 450 మార్కులకు పైగా 36 మంది, 400కు పైగా 62 మంది, జూనియర్ బైపీసీ విభాగంలో 420 మార్కులకు పైగా 22 మంది, 400కు పైగా 34మంది విద్యార్థులు మార్కులు సాధించారన్నారు. సీనియర్ ఎంపీసీ విభాగంలో 950 మార్కులకు పైగా 45మంది, 900 మార్కులకు పైగా 73 మంది విద్యార్థులు మార్కులు సాధించారన్నారు.

ఇంటర్ ఫలితాల్లో విద్యార్థినులదే పై చేయి

గోస్పాడు: ఇంటర్ ఫలితాల్లో మండలంలోని విద్యార్థినులు మంచి ఫలితాలు సాధించినట్లు సంబంధిత కళాశాలల ప్రిన్సిపాళ్లు తెలిపారు. మండలంలో నాలుగు కళాశాలలు ఉండగా అందులో మొదటి సంవత్సరానికి 421 మంది విద్యార్థులు హాజరు కాగా 322 విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. రెండో సంవత్సరంలో 283 మంది విద్యార్థులు హాజరు కాగా 263 విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మొదటి సంవత్సరం పరీక్షలో మోడల్ స్కూల్‌లో చదువుతున్న నాగ ఇందు ఎంపీసీ గ్రూపులో 444 మార్కులు, బైపీసీలో హనీషా 430 మార్కులు సాధించారు. రెండవ సంవత్సరంలో దీబగుంట్ల జూనియర్ కళాశాలకు చెందిన సోనా బైపీసీ గ్రూపులో 947 మార్కులు, మోడల్ స్కూల్‌కు చెందిన రాజాహుసేన్ ఎంపీసీ గ్రూపులో 978 సాధించారు. మొత్తం మొదటి సంవత్సర విద్యార్థులు 76 శాతం, రెండో సంవత్సరం విద్యార్థులు 92 శాతం ఫలితాలు సాధించారని ఎంఈఓ అబ్దుల్ కరీం, ప్రిన్సిపాళ్లు బాలచంద్రుడు, ఖాజా హుసేన్, ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ రాంభూపాల్ రెడ్డి తెలిపారు.

క్లుప్తంగా

కాలినడకన తిరుమలకు..



తిరుమలకు బయలు దేరిన భక్తులు

దొర్నిపాడు: మండలకేంద్రం దొర్నిపాడు నుంచి సుమారు 25 మంది శ్రీవారి భక్తులు కాలినడకన శనివారం తిరుమలకు బయలు దేరారు. కలియుగదైవం వేంకటేశ్వర స్వామికి మొక్కులు చెల్లించేందుకు కాలినడకన బయలు దేరుతున్నట్లు చెప్పారు. తమ పూర్వీకులు అనేక సార్లు తిరుమలకు వెళ్లేవారని అదే సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నామని వారు తెలిపారు. సుమారు 250 కిలోమీటర్లు దూరం ఉన్న తిరుమలకు వారం రోజుల్లో చేరుకుంటామన్నారు.

ముగిసిన ఆశ్రమ వార్షికోత్సవం



హోమం నిర్వహిస్తున్న దృశ్యం

ఉయ్యాలవాడ: స్థానిక కుందూనది ఒడ్డున వెలిసిన వేణుగోపాల స్వామి ఆశ్రమంలో మూడు రోజుల పాటు జరుగుతున్న ఆశ్రమ వార్షికోత్సవ ఏక విశ్రాంతి వేడుకలు శనివారం పూర్ణాహుతి కార్యక్రమంతో ముగిశాయి. వార్షికోత్సవాల్లో భాగంగా హోమ గుండం గావించి భక్తులు నవధాన్యాలు సమర్పించి హోమం నిర్వహించారు. చివరి రోజు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు మహానందిరెడ్డి, బుడ్డా విశ్వనాథరెడ్డి దంపతులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి రూ.1.5 లక్షల విరాళం



ఆలయ కమిటీ చైర్మన్‌కు నగదును అందజేస్తున్న దాతలు

రుద్రవరం: మండల పరిధిలోని వెలగలపల్లె పొలిమేరలో వెలసిన లక్ష్మీగోదా సమేత వాసాపురం వేంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పనుల నిమిత్తం రుద్రవరం గంగిశెట్టి తిమ్మయ్య, రమాదేవి దంపతులు రూ.1.5లక్షల నగదును విరాళమిచ్చారు. శనివారం వారు ఆలయ కమిటీ చైర్మన్ మధుసూదనరెడ్డికి అందజేశారు. ఆలయంలో కొలువై ఉన్న పాత వాసాపురం వేంకటేశ్వర స్వామి విగ్రహానికి వెండి తొడుగుకు తమ వంతు సాయం అందించినట్లు దాతలు తెలిపారు.

విగ్రహ ప్రతిష్ఠోత్సవాలు ప్రారంభం



ప్రతిష్ఠోత్సవానికి సిద్ధంగా ఉన్న దేవతా మూర్తుల విగ్రహాలు

రుద్రవరం: మండల కేంద్రం సమీపంలో దొర్వి వద్ద ఉన్న చెంచు లక్ష్మీనరసింహస్వామి నూతన ఆలయ, విగ్రహ, ధ్వజ స్తంభ ప్రతిష్ఠోత్సవాలు శనివారం మొదలయ్యాయి. మూడు రోజుల పాటు జరగనున్న ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజున వేద పండితులు హోమాలు, నూతన విగ్రహాలు, ధ్వజస్తంభాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. చివరి రోజున ప్రతిష్ఠోత్సవం ఉంటుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

లెక్చరర్ల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



ప్రమాణస్వీకారం చేస్తున్న నూతన సభ్యులు

నంద్యాల(న్యూటౌన్): నంద్యాల జిల్లా ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం నూతన కార్యవర్గం ఎన్నికను శనివారం పాణ్యం డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్నికల అధికారి రమేష్, అబ్జర్వర్ మురళీ మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లాలోని 52 మంది అధ్యాపకులు ఉండగా 50 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. అధ్యక్షుడిగా శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షుడిగా వెంకటప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా దివాకర్, సహాయ కార్యదర్శిగా దర్పివలి, ట్రెజరర్‌గా శ్రీనివాసరెడ్డి, సెక్రటరీగా భాగ్యమ్మ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా పాపోడు, పెద్దయ్యను ఎన్నుకున్నట్లు తెలిపారు.

లోక కల్యాణం కోసం హోమాలు

నంద్యాల(వ్యవసాయం): పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో వెలసిన స్పటిక లింగేశ్వర ఆలయంలో శనివారం చైత్రమాస పౌర్ణమి పురస్కరించుకుని ఆలయ నిర్వాహకులు యోగానంద ఆధ్వర్యంలో లోక కల్యాణం కోసం హోమాలు నిర్వహించారు. ఉదయం స్పటిక లింగేశ్వరునికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు జరిపించారు. హోమాలు చేపట్టి పూర్ణాహుతినిచ్చారు. తిమ్మయ్య, గాంధీ, రఘునాథరెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థులతో కళాశాల యాజమాన్యం

పాఠ్యాంశాల్లో మార్పులు అవసరం

నంద్యాల(అర్బన్): పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా పాఠ్యాంశాల్లో మార్పులు అవసరమని ఎస్‌వీఆర్ కళాశాల అధినేత వెంకటరామిరెడ్డి అన్నారు. స్థానిక కళాశాల ఆవరణలో శనివారం కళాశాల ట్రెనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. అసిస్టెంట్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ ఐశ్వర్యారెడ్డి, సూర్యప్రకాష్‌రెడ్డి, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ రాకేష్‌బాబు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఎండీ దినేష్‌రెడ్డి, ప్రిన్సిపాల్ మల్లికార్జునరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ శంకర్‌బాబు, డీన్ హరిప్రసాదరెడ్డి పాల్గొన్నారు.

శ్యామ్ సేవలు అభినందనీయం


నంద్యాల(వ్యవసాయం): నంద్యాల జిల్లా ఆర్య వైశ్య జిల్లా అధ్యక్షుడుగా ఎన్నికైన బింగుమళ్ల శ్యామ్ సుందర్ గుప్త సేవలు అభినందనీయమని రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ పేర్కొన్నారు. శనివారం స్థానిక మెయిన్ బజార్‌లోని అమ్మవారిశాలలో ప్రమాణ స్వీకారోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఉమ్మడి జిల్లాల ఎలక్షన్ ఆఫీసర్ ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు వీరబొమ్మ నాగ సత్యనారాయణ శ్యామ్ సుందర్‌తో ప్రమాణ స్వీకారం చేయించారు. సంఘం నాయకులు భవనాసి మహేష్ శ్యాంసుందర్ లాల్, శేషు, ఆనందగురూజీ, మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి విజయ్ కుమార్, నెరవాటి సత్యనారాయణ, పువ్వాడి భాస్కర్, నాగరాజు పాల్గొన్నారు.



ప్రమాణ స్వీకారం చేస్తున్న బింగుమల్ల శ్యాంసుందర్

ఆలయ పునర్నిర్మాణానికి వితరణ

నంద్యాల(వ్యవసాయం): పట్టణంలో చామకాల్వ వద్ద ఉన్న శ్రీలక్ష్మీ నరసింహ దేవస్థానం పునర్నిర్మాణానికి దాతలు లేక మధ్యలో ఆగిపోవడంతో లయన్స్ కూరకు రాజపవన్ మిత్ర బృందం లయన్స్ క్లబ్ యువజన విభాగం, శ్రీ లక్ష్మీగణేష్ యూత్ మిత్రు బృందం సభ్యులు సిమెంట్ బస్తాలను శనివారం ఆలయ నిర్వాహకులకు అందజేశారు. వారు మాట్లాడుతూ మిత్రుల సహాయంతో సుమారు రూ.26వేలు విలువ చేసే వంద బస్తాల సిమెంట్ అందించామన్నారు. ప్రసాద్, డాక్టర్ బద్రిష్, రత్న కుమార్, వంకదార భరత్,పవన్, హర్ష, సందీప్ పాల్గొన్నారు.



సిమెంట్ బస్తాలను అందజేసిన మిత్ర బృందం



స్పటిక లింగేశ్వర ఆలయంలో హోమాలు నిర్వహిస్తున్న దృశ్యం

శ్రీదేవి భూదేవి వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం

నంద్యాల(వ్యవసాయం): పట్టణంలోని గుడిపాటి గడ్డలో వెలసిన శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం వార్షిక కల్యాణోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ వేదపండితులు, వరదాచారి, కృష్ణమాచారి ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా వేడుక జరిపించారు. కాళీమాత సేవా సమితి సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

జయప్రదం చేయండి

నంద్యాల(న్యూటౌన్): ఏఐఎస్ఎఫ్ రాష్ట్రస్థాయి విద్యా, వైజ్ఞానిక శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సూర్యప్రతాప్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక కళాశాల ఆవరణలో కరపత్రాలను విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ విద్యారంగం సంక్షోభంలో ఉందని, శాస్త్రీయత లోపించి అశాస్త్రీయ భావాలతో విద్యార్థుల మెదడు విచ్ఛిన్నమయ్యే విధంగా ఉందన్నారు. విద్యారంగ సమస్యలపై పోరాటాలకు సన్నద్ధం కావాలన్నారు. శశిధర్‌రెడ్డి, ప్రవీణ్, రాజేష్, మహేష్ పాల్గొన్నారు.

అన్నదాన కమిటీ ఏర్పాటు

నంద్యాల(వ్యవసాయం): పట్టణ శివారులోని శ్రీ భీమలింగేశ్వర స్వామి దేవస్థానం అన్నదాన కమిటీ సభ్యుల ఎన్నిక శనివారం ఆలయ చైర్మన్ సన్నల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా గుద్దేటి రజనీకాంత్ రెడ్డి. ఉపాధ్యక్షుడిగా బోల్లెద్దుల నరసింహులు, గౌరవ అధ్యక్షుడిగా సన్నల వరప్రసాద్ రెడ్డి, ట్రెజరర్‌గా సన్నాల వెంకటరామిరెడ్డి, 21 మంది కమిటీ సభ్యులతో కమిటీ ఏర్పాటు చేశామన్నారు. అనంతరం సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షుడికి సన్మానం



హుసేన్‌బాషాను సన్మానిస్తున్న దృశ్యం

నంద్యాల(అర్బన్): నంద్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన హుసేన్‌బాషాను ఆల్ మదద్ ఫౌండేషన్ చైర్మన్ ఆకుమల్ల రహీం ఆధ్వర్యంలో శనివారం స్థానిక కార్యాలయంలో సత్కరించారు. రహీం మాట్లాడుతూ న్యాయవాది వృత్తిలో వివాద రహితుడిగా హుసేన్‌బాషా మంచి పేరు సంపాదించుకున్నారన్నారు. సభ్యులు నబీరసూల్, రహంతుల్లా, మౌలాలి, అబ్దుల్‌మజీద్, సత్యనారాయణ పాల్గొన్నారు.

కనుల పండువగా సీతారాముల కల్యాణం

నంద్యాల(వ్యవసాయం): పట్టణంలోని పద్మావతి నగర్‌లో వెలిసిన శ్రీ కృష్ణ దేవాలయంలో శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని యాదవ సంఘం ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం శ్రీసీతారాముల కల్యాణాన్ని కనుల పండువగా నిర్వహించారు. ముందుగా ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి పట్టు వస్త్రాలతో అలంకరించి పెళ్లిపీటలపై ఆశీనులు గావించారు. అనంతరం వేద పండితుల ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా కల్యాణం నిర్వహించారు.



శ్రీకృష్ణదేవాలయంలో శ్రీ సీతారామల కల్యాణం నిర్వ హిస్తున్న దృశ్యం

ముత్యాలపాడులో వైద్య సేవలు

చాగలమర్రి: మండలంలోని ముత్యాలపాడు ఒకటవ సచివాలయ పరిధిలో శనివారం 104 కార్యక్రమం ద్వారా 106 మందికి వైద్య సేవలు అందించినట్లు ఎంపీఈఓలు వెంకటేశ్వర్లు, సుబ్బారాయుడు తెలిపారు. బీపీ, షుగర్ వ్యాధి గ్రస్తులకు రక్త పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశామన్నారు. గర్భిణులు, బాలింతలకు అవసరమైన మందులను అందజేశామన్నారు. కార్యక్రమంలో సీహెచ్ఓ నీష, ఏఎన్ఎంలు శుభాషిణి, లక్ష్మీదేవి, ఆశ కార్యకర్తలు పీరమ్మ, రమాదేవి, లక్ష్మీనరసమ్మ పాల్గొన్నారు.



వైద్య సేవలు అందిస్తున్న సిబ్బంది

మల్లన్నకు నృత్యనీరాజనం



నృత్యప్రదర్శనలో కళాకారులు

శ్రీశైలంటెంపుల్: శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న ధర్మపథం కార్యక్రమంలో భాగంగా శనివారం ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళావేదికపై కర్ణాటక రాష్ట్రం బెంగళూరుకు చెందిన ఎస్.దీపక్, బృందం వారి సంప్రదాయ నృత్యప్రదర్శన ఆకట్టుకుంది. కార్యక్రమంలో గణపతిప్రార్థన, శివశంభో, జతిస్వరం, అఖిలాండేశ్వరి, శివశివ శంకరా, నమశ్శివాయ, అమ్మ పరమేశ్వరి తదితర గీతాలకు ధృతిప్రదీప్, అరుషి శరవణన్, శ్రద్ధరాజ్ తదితరులు నృత్య ప్రదర్శన చేశారు.

తగ్గిన దిగుబడులు



ఎండిపోయిన వరి పంట



గోవిందపల్లెలో ఎండిపోయిన పొలంలో గేదెలు మేస్తున్న దృశ్యం

శిరివెళ్ల: సాగునీటి కొరతతో మండలంలో వరి పంట దిగుబడులు తగ్గిపోయాయి. కేసీ కెనాల్ కింద ప్రస్తుతం వరి కోతలు మొదలయ్యాయి. బోర్లు, బావులు ఆధారం ఉన్న భూములలో వరి దిగుబడులు ఆశాజనకంగా ఉన్నాయి. ఏ ఆధారంలేని భూములలో సాగు చేసిన వరి పంట దిగుబడులు 35 బస్తాలకు మించలేదు. మండలంలో 12,430 ఎకరాలలో వరి పంట సాగు కాగా అందులో 28 శాతం భూములకు ఏ ఆధారం లేదు. కేవలం కేసీ కెనాల్ ఆధారంగా వరి పంట సాగైంది. పంట పాలు పోసి గింజ కట్టే సమయంలో కెనాల్‌లో నీటి ప్రవాహం తగ్గిపోయింది. అధికారులు వార బందీ పద్ధతిలో పంటలకు నీరు ఇచ్చినా అదును సమయంలో ఏ ఆధారం లేని పంట నీరు అందక ఎండిపోయింది. గోవిందపల్లె పరిధిలో నీరందక కౌలు రైతు చాకలి భాస్కర్‌కు చెందిన 5 ఎకరాల వరి పంట పూర్తిగా ఎండిపోయింది. దీంతో ఆ పొలాలలో గేదెలు మేస్తున్నాయి. ఎకరానికి రూ.35 వేల పెట్టుబడి పెట్టాడు. చివరకు అప్పుల పాలయ్యాడు. గోవిందపల్లె, శిరివెళ్ల, వెంకటాపురం, యర్రగుంట్లలలో వరి పంట ఎండిపోయింది. వరినాట్లు వేసే సమయంలో సాగునీటిపై అధికారులు రైతులకు భరోసా కల్పించలేదు. నీరు వస్తుందని గంపెడాశతో రైతులు వరి సాగు చేసి చివరకు భారీగా నష్టపోయారు. ఆదుకోవాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.